క్లుప్తంగా

చిట్టిబాబుకు మంత్రి విశ్వరూప్ పరామర్శ



చిట్టిబాబును పరామర్శిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

అమలాపురం టౌన్: మధుమేహ వ్యాధితో ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని అమలాపురం చెన్న మల్లేశ్వరస్వామి ఆలయ వీధిలోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న చిరంజీవి అభిమాన సంఘాల రాష్ట్ర కార్యదర్శి నల్లా చిట్టిబాబును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సోమవారం పరామర్శించారు. చిట్టిబాబును ఆరోగ్య యోగ క్షేమాలను మంత్రి విశ్వరూప్ అడిగి తెలుసుకున్నారు. మంత్రితో పాటు సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, వంటెద్దు వెంకన్నాయుడు, నల్లా ప్రసాద్, కల్వకొలను ఉమ ఉన్నారు.

నేడు విశ్వరూప్ ఎన్నికల ప్రచారం

ఉప్పలగుప్తం: మండలంలోని ఎస్.యానం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీ నుంచి నలుగురి సస్పెన్షన్

ముమ్మిడివరం: అకారణంగా పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రాయుడు సునీత, గంగాధర్, కుడిపూడి శివన్నారాయణ, భూపతిరాజు వెంకట సుబ్రహ్మణ్యరాజు(బులిరాజు)లను వైఎస్సార్ సీపీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శెట్టిబలిజ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో సర్పంచ్ స్థాయి నాయకుడైన కుడిపూడి శివన్నారాయణకు ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్‌గా, క్షత్రియ(రాజులు) సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవినివ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని భూపతిరాజు వెంకట సుబ్రహ్మణ్యరాజు అలియాస్ బులిరాజుకు, పటవల ఎంపీటీసీ స్థానం ఎస్సీ రిజర్వుడు కాకపోయినా జనరల్ స్థానంలో ఎస్సీ మహిళగా రాయుడు సునీతకు ఎంపీపీగాను అవకాశమిచ్చామన్నారు. వారంతా ఇంత కాలం పదవులు అనుభవించి ఆర్థిక అవసరాలు, స్వలాభం కోసం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

మతపర విభజనకు ప్రయత్నం

యానాం: ప్రధాని మోడీ ప్రజలను మతపరంగా విభజించే ప్రయత్నం చేస్తున్నారని, ఎన్నికల సభల్లో ఆయన మాట తీరు అలాగే ఉందని మార్క్సిస్టు పొలిటికల్ లీడర్‌షిప్ కమిటీ సభ్యుడు జి.రామకృష్ణ విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలకు చెందిన రూ.16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేశారన్నారు. గత పదేళ్ల బీజేపీ పాలనలో దేశ ప్రజల జీవన ప్రమాణాలు దిగజారాయని ఆరోపించారు. పుదుచ్చేరి వ్యాప్తంగా మూతపడిన రేషన్ షాపులను తెరుస్తామని ఎన్డీయే కూటమి హామీ ఇచ్చినా నెరవేర్చలేదన్నారు.

రెండో రోజూ అదే ఉత్సాహం

అమలాపురం టౌన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ రెండో రోజు సోమవారం 479 మంది ఉద్యోగులు ఓట్లు వేశారు. అమలాపురం నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు 2,174 మంది ఉండగా తొలి రోజు ఆదివారం నిర్వహించిన పోలింగ్‌లో 1,272 మంది ఓటు వేసిన సంగతి తెలిసిందే. రెండు రోజుల్లో మొత్తం 1751 మంది అంటే 80.54 శాతం మేర ఓటింగ్ నమోదైంది. మిగిలిన 428 మంది ఉద్యోగులు ఇదే సెంటరులో మూడో రోజు మంగళవారం జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



పీపుల్స్ మేనిఫెస్టో కర పత్రాలు, బుక్ లెట్స్‌ను ఆవిష్కరిస్తున్న జేవీవీ నాయకులు

అమలాపురం టౌన్: రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ అన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీపుల్స్ మేనిఫెస్టో కర పత్రాలు, బుక్ లెట్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో సత్యనారాయణ ప్రసంగించారు. కార్యక్రమంలో జేవీవీ గౌరవాధ్యక్షుడు దంగుడుబియ్యం శ్రీరామమూర్తి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జీవీ గోపాలకృష్ణ, పి.వెంకటేశ్వరరావు, బీఎస్ వెంకటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- గున్నేపల్లి అగ్రహారం, సాకుర్రులో ప్రచారం



గున్నేపల్లి అగ్రహారంలో ప్రచార వాహనంపై మంత్రి విశ్వరూప్



సాకుర్రులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సోమవారం ఆయన అమలాపురం రూరల్ మండలం గునేపల్లి అగ్రహారం, సాకుర్రు గ్రామాల్లో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆయనకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని, తమ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర గ్రంథం లాంటిదని అన్నారు. ప్రతి ఓటరు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనను పోల్చి చూడాలన్నారు. చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ వంటి వాటి అమల్లో విఫలమై ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో మళ్లీ మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అవినీతి, లంచాలకు ఆస్కారం లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను అమలులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అవ్వా, తాతలకు ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి పింఛను ఇవ్వాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించవలసిన బాధ్యత మహిళలు, సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులపై ఉందన్నారు. ఫ్యాన్ గాలికి రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల డిపాజిట్లు గల్లంతవడం ఖాయమన్నారు. ఇంటింటికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీని ఆదరించి గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రాపాక వరప్రసాదరావులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, మండల పార్టీ అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వరబాబు, వైస్ ఎంపీపీ పొలమూరి బాలకృష్ణ, సర్పంచ్ గుత్తుల చిరంజీవి, సొసైటీ అధ్యక్షుడు అడపా బాబులు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కేతా భానుతేజ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగాబత్తుల కొండబాబు, బొక్కా నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, మద్దింశెట్టి రాంబాబు, కేతా సాయిబాబా, నాగబత్తుల రాము, నాగబత్తుల రాజీవ్, పులిదండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పెద్దకాపు రాజీనామా



పెద్దకాపు

అమలాపురం రూరల్: అమలాపురం నియోజవర్గంలోని టీడీపీలో రాజీనామాల పర్వం కొనసాగుతుంది. నాలుగు రోజుల క్రితం అల్లవరం మండలం గోడితిప్ప పంచాయతీ గోపాయిలంక చెందిన టీడీపీ నాయకుడు అడపా కృష్ణ ప్రసాద్ రాజీనామా చేశారు. నిన్న ఉప్పలగుప్తం మండలం పెదగాడవిల్లికి చెందిన మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప సోదరుడు నిమ్మకాయల జగ్గయ్యనాయుడు రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. అదే బాటలో అమలాపురం మండలం జనుపల్లి మాజీ సర్పంచ్, ఆత్మ మాజీ చైర్మన్ లింగోలు వెంకన్న(పెద్ద కాపు) టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం రాత్రి ప్రకటించారు. టీడీపీలో తనకు సరైన గుర్తింపు లేదని, తనను కొంతమంది నేతలు తక్కువ చేసి మాట్లాడటం కూడా బాధ కలిగించిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న టీడీపీ నాయకత్వంలో పనిచేయలేక తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజీనామా లేఖను పార్టీ మండల అధ్యక్షుడికి పంపినట్లు పెదకాపు తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



బీసీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేషగిరిరావు



కర్రివానిరేవులో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



ఫ్యానుకు ఓటు వేయాలని కూనవరంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న నాయకులు

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన, నియోజకవర్గంలో తన తండ్రి విశ్వరూప్ చేసిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఓటేయాలని మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ కోరారు. సోమవారం స్థానిక 23వ వార్డులో డాక్టర్ శ్రీకాంత్ ఎన్నికల ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ఆయన తనయుడు డాక్టర్ శ్రీకాంత్ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, కౌన్సిలర్లు గొవ్వాల రాజేష్, బండారు గోవింద్, చిత్రపు రామకృష్ణ, గోపి రాజీ, దొంగ నాగ సుధారాణి, యన్నాబత్తుల పద్మ, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

06ఏఎంపీ11: అమలాపురంలో ప్రచారం చేస్తున్న మంత్రి విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్

వైఎస్సార్ సీపీకి బీసీలే వెన్నెముక

అల్లవరం: వైఎస్సార్ సీపీకి బీసీలే వెన్నెముక అని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అన్నారు. మండలంలోని గుత్తులవారిపాలెంలో ఆయన ఇంటి వద్ద సోమవారం బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నేతలు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో శెట్టిబలిజలు వైఎస్సార్ సీపీకి దూరంగా ఉన్నారంటూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ పదవులు దక్కాయని, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు అగ్రస్థానం దక్కిందన్నారు. బీసీలందరూ వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నామని, అమలాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్‌ని గెలిపించి తీరుతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాయుడు విష్ణు, కడలి గంగచలం, ఎంపీటీసీ గుబ్బల రంగనాథస్వామి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు యల్లమిల్లి సుభాష్‌చంద్రబోస్, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు కాండ్రేగుల జవహర్, చొల్లంగి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

ముమ్మిడివరం: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎంపీపీ కోలా గంగా భవానీ, జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శివశంకరరావు పేర్కొన్నారు. మండలంలో అనాతవరం, సీహెచ్ గున్నేపల్లి, చినకొత్తలంక, గేదెల్లంక, కర్రివానిరేవు, అన్నంపల్లి, అయినాపురం, కొత్తలంక తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌ను, ఎంపీగా రాపాక వరప్రసాదరావులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోలా బాబ్జి, పీటీవీ వర్మ, గొలకోటి ఆంజనేయులు, గొలకోటి రామారావు, గనిశెట్టి కాశి, కాశి భాగ్యలక్ష్మి, కాశి జగపతిరావు, చింతా నాగ మునీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

ఉప్పలగుప్తం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ నాయకుడు, పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు కుంచే రమణారావు అన్నారు. మండలంలోని కూనవరం గ్రామ పంచాయతీలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పినిపే విశ్వరూప్‌ను, ఎంపీగా రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఊటాల రామాంజనేయులు, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు ముడిదుడ్డి సత్యనారాయణ, కాట్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం తథ్యం



చినబొడ్డు వెంకటాయపాలెం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పొన్నాడ

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- మత్స్యకార గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే పొన్నాడకు ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

తాళ్లరేవు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన మత్స్యకార గ్రామాలైన చినబొడ్డు వెంకటాయపాలెం, పెదబొడ్డు వెంకటాయపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత స్థానిక ఆలయాల్లో పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పొన్నాడకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు జల్లుతూ, మహిళలు హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మాట్లాడుతూ తనపై కొందరు సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, తాను ఒక్క వర్గానికే చెందిన నాయకుడిని కాదని అందరివాడినన్నారు. చమురు సంస్థల కారణంగా నష్టపోయిన మత్స్యకారులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పరిహారం అందజేసినట్లు తెలిపారు. జులై నెలలో ఆరో విడత పరిహారం అందజేయనున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా పాలనను ప్రజల ముంగిటకే తీసుకువచ్చారన్నారు. నవరత్న పథకాలతో నిరుపేదల కుటుంబాలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారుకే దక్కింది. చంద్రబాబు కూటమి నేతలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అన్నివర్గాల ప్రజలకూ మేలు చేకూరాలంటే ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, వైస్ ఎంపీపీ కొపనాతి లలిత, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, ఎంపీటీసీ సభ్యులు పాలెపు పోశియ్య, పోతుల రత్నకుమారి, కొపనాతి నాగరాజు, మల్లాడి శ్రీను, కర్రి భైరవస్వామి చినబొడ్డు, పెదబొడ్డు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ

తాళ్లరేవు: మండలంలోని పటవలలో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ధాన్యం రాశులను వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ పరిశీలించారు. ప్రమాదంలో నష్టపోయి అపస్మారక స్థితికి చేరుకున్న బాధితుడు మేడిశెట్టి రాంబాబును పరామర్శించి ఓదార్చారు. అన్ని విధాలా అండగా ఉంటానని, ప్రభుత్వ నష్ట పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాలా వెంకటరమణ, కొప్పిశెట్టి వెంకట్, రెడ్డి సతీష్, లక్ష్మణ్, చందు, కామేశ్వరరావు, నరాల శ్రీను తదితరులున్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అగ్నికి ఆహుతి చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు.



అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పితాని బాలకృష్ణ

జేసీఎస్ ఇన్‌చార్జి-2ల నియామకం

మలికిపురం: జేసీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పుత్తా ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అనుమతితో 'జగన్ కోసం సిద్ధం' కోసం రాజోలు నియోజకవర్గంలో మూడు మండలాలకు జేసీఎస్ మండల ఇంచార్జ్ 2 లను నియమించినట్లు జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ పాటి శివకుమార్ సోమవారం తెలిపారు. మలికిపురంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రకటించారు. సఖినేటిపల్లి మండలానికి తాడి సహదేవ్ (వీవీ మెరక), మలికిపురం మండలానికి తోటె రాజేష్ (చింతలమోరి), రాజోలు మండలానికి నమవరపు హనుమంతురావు(తాటిపాక)లను నియమించామన్నారు. వీరు మండలంలో మండల పార్టీ అధ్యక్షులు, మిగిలిన జేసీఎస్ ఇన్‌చార్జ్‌ల సమన్వయంతో గ్రామాల్లో పనిచేస్తారన్నారు.

పీహెచ్‌సీ కిటికీ అద్దాల ధ్వంసం



పీహెచ్‌సీలో చెల్లాచెదురుగా పడిన వస్తువులు

అల్లవరం: మండలంలోని గోడిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన కిటికీ అద్దాలను అదే గ్రామానికి చెందిన బొంతు నవీన్ అనే వ్యక్తి ధ్వంసం చేశాడని పీహెచ్‌సీ వైద్యాధికారి సుమ అల్లవరం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో నవీన్ ప్రహరీ గోడ దూకి కిటికీ అద్దాలు, ల్యాబ్‌లోని సామాన్లు ధ్వంసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కిటికీ అద్దాలను ధ్వంసం చేస్తున్న సమయంలో వస్తున్న శబ్దాలకు పక్కనే ఉన్న హోటల్ నిర్వాహకులు గుర్తించి పీహెచ్‌సీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. కాల్ డ్యూటీలో ఉన్న సునీత, స్టాఫ్ నర్సు కృష్ణకుమారి పీహెచ్‌సీ వద్దకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నవీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎంపీపీ శేషగిరిరావు ఆస్పత్రిని సందర్శించి పోలీసులతో మాట్లాడారు.

బాలలకు సృజనాత్మక శిక్షణ



యానాంలో జవహర్ మినీ బాలభవన్



చిత్రలేఖనంలో తర్ఫీదు పొందుతున్న చిన్నారులు

- కళల కేంద్రంగా జవహర్ మినీ బాలభవన్
- నృత్య, సంగీత, చిత్రలేఖనాల్లో తీర్చిదిద్దుతున్న వైనం
- వేసవి కాలంలో ప్రత్యేక శిక్షణ

యానాం: చిన్నారుల్లో సహజ సిద్ధంగా ఉండే సృజనాత్మకతను వెలికితీసే లక్ష్యంతో 1998లో డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో యానాంలో జవహర్ మినీ బాలభవన్ ఏర్పాటుచేశారు. పాఠశాల తరగతులు పూర్తయిన వెంటనే విద్యార్థులకు సాయంత్రం వేళల్లో శాస్త్రీయ సంగీతం, చిత్రలేఖనం, నృత్యం, క్రీడలు, అల్లికలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తుంటారు. ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్‌ప్రవీణ్, బాలభవన్ సూపర్‌వైజర్ చింతా కొండలరావు పర్యవేక్షిస్తున్నారు. ప్రధానంగా ఇక్కడ తబల, కాంగో, మృదంగం, డోలక్, వీణ, వయోలిన్, గిటార్, కీబోర్డులను నేర్చుకోవడానికి బాలలు ఆసక్తి కనబరుస్తున్నారు.

చిన్నారులకు ప్రతిభా పురస్కారాలు

బాలభవన్‌లో శిక్షణ పొందిన చిన్నారులు పుదుచ్చేరి స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. ప్రాంతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభతో బాలశ్రీ అవార్డు, బెస్ట్ చైల్డ్ అవార్డులు సాధిస్తున్నారు. చిత్రలేఖనంలో సైతం రాణిస్తున్నారు.

విద్యతో పాటు వివిధ అంశాల్లో నిష్ణాతులుగా చిన్నారులను తయారుచేయాలనే లక్ష్యంతో బాలభవన్ ఏర్పాటుకావడంతో ఇక్కడ శిక్షణకు వచ్చే చిన్నారులకు ఫీజులుండవు. ఏ విభాగంలో శిక్షణ కావాలో వారే ఎంచుకునే సౌలభ్యం ఉంది. ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో బాలభవన్ చిన్నారులతో సందడిగా మారింది. సెలవులకు బంధువుల ఇళ్లకు యానాం వచ్చిన విద్యార్థులు సైతం బాలభవన్ బాట పడుతున్నారు. విరామ సమయాన్ని వృథా కాకుండా చిన్నారులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



వేసవికాలంలో చిన్నారులు బాలభవన్‌లో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి. ఇక్కడ శిక్షణ పొందిన వారంతా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలి.

– చింతా కొండలరావు, బాలభవన్ సూపర్‌వైజర్, యానాం

గర్భిణులు, బాలింతలు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సౌమ్య

అమలాపురం టౌన్: గర్భం ధరించిన సమయం నుంచి ప్రసవం, బాలింత దశల్లో మహిళలకు వచ్చే మానసిక సమస్యలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మానసిక వైద్యురాలు డాక్టర్ సౌమ్య పసుపులేటి సూచించారు. వరల్డ్ మెటర్నల్ మెంటల్ హెల్త్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలతో సోమవారం జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ సౌమ్య మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు నిద్రలేమికి గురి కాకుండా జాగ్రత్త పడాలన్నారు. మానసిక సమస్యలు ఉంటేనే వైద్యుల సిఫార్సుతో మందులు వాడాలన్నారు. ఎలాంటి మానసిక సమస్యలు ఎదురైనా 14446 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి తగిన సూచనలు పొందొచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాల సందర్శన

ఐ పోలవరం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా ఏపీసీ ఎ.మధుసూదనరావు, సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం సోమవారం సందర్శించారు. విద్యా కానుక స్టాక్‌పాయింట్‌గా ఉన్న జెడ్పీ స్కూల్‌లో తీసుకోవాల్సిన చర్యల గురించి సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్.కొండారెడ్డి, కె.తిరుమలరావు, ఉపాధ్యాయులు నారాయణరావు, సీఆర్‌ఎంటీ, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు ఉన్నారు.

బ్యాంకు ఖాతాలో సొమ్ము పోయిందంటూ ఫిర్యాదు

రావులపాలెం: తన బ్యాంకు ఖాతాలో తనకు తెలియకుండా రూ.50 వేలు విత్ డ్రా అయినట్టు రావులపాలానికి చెందిన ఒక వ్యక్తి పోలీసులకు, బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశాడు. రావులపాలెంకు చెందిన కొవ్వూరి సతీష్ రెడ్డికి స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో 2013 నుంచి ఖాతా ఉంది. గత నెల 27న తన ఖాతా నుంచి రూ.50 వేలు వేరొక అకౌంట్‌కి నెఫ్ట్ విధానంలో ట్రాన్స్‌ఫర్ అయినట్టు మెసేజ్ రావడంతో చూసి బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంతో రావులపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు చేయించి సదరు అకౌంట్‌కు చెందిన వివరాలతో నగదు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ రావులపాలెం సీఐ ఎం.ఆంజనేయులు బ్యాంక్ అధికారులకు లేఖ రాసినట్లు బాధితుడు తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు



అమలాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సత్యసాయి బాల వికాస్ చిన్నారులు

అమలాపురం టౌన్: స్థానిక శ్రీసత్యసాయి కల్యాణ మండపంలో శ్రీసత్యసాయి సేవా సంస్థల అమలాపురం డివిజన్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా బాల బాలికలు జరుగుతున్న ఉచిత వేసవి శిక్షణా తరగతులు సోమవారంతో ముగిశాయి. జిల్లా సేవా సంస్థల అధ్యక్షుడు అడబాల కొండబాబు ముఖ్య అతిథిగా హాజరై బాలవికాస్ ద్వారా నైతిక విలువలు నేర్చి ప్రతిభ చాటిన బాలబాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉదయం సత్య సాయి కల్యాణ మండపం ప్రాంగణంలో డాక్టర్ ప్రభాకర్ ప్రశాంతి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గత పది రోజులుగా ఉచిత వేసవి శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న నైతిక విలువల నినాదాలతో బాల బాలికలు పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కొండబాబు, కో ఆర్డినేటర్ శిష్టా గుణరంజన్, డాక్టర్ కాశిన ప్రభాకరరావు, డాక్టర్ దీపక్ పాల్గొన్నారు.